హైదరాబాద్ వాతావరణ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ 26-09-2025 సమయం 13.10 గంటలు

ముఖ్యాంశాలు

1. రాష్ట్ర వ్యాప్తంగా విస్తారంగా కురుస్తున్న వర్షాల నేపథ్యంలో జిల్లాల్లో పరిస్థితులను ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ, అధికారులు అప్రమత్తంగా ఉండాలని ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు.
2. జూబ్లీహిల్స్ నియోజకవర్గ ఉప ఎన్నికలో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా మాగంటి సునీత గోపీనాథ్ ను ఆ పార్టీ అధ్యక్షుడు చంద్రశేఖర్ రావు ప్రకటించారు
3. BSNL 4జీ టెక్నాలజీ సేవలను ప్రధానమంత్రి నరేంద్ర మోదీ రేపు ప్రారంభిస్తారని బీఎస్ఎన్ఎల్ తెలంగాణ సర్కిల్ చీఫ్ జనరల్ మేనేజర్ రత్నకుమార్ తెలిపారు.
4. తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ జయంతిని రాష్ట్ర ప్రభుత్వం ఈ రోజు అధికారికంగా నిర్వహిస్తోంది.

వర్షాలు-సీఎం

రాష్ట్రంలో భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , పరిస్థితులపై రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి. రామకృష్ణా రావు , ఇతర ఉన్నతాధికారులతో సమీక్షించారు. జిల్లాల్లో పరిస్థితులను ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. పలు జిల్లాల్లో ఈరోజు , రేపు రెండు రోజుల పాటు భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ సూచనల మేరకు ఆయా జిల్లాల్లో కలెక్టర్లు అప్రమత్తంగా ఉండాలని చెప్పారు. ముఖ్యంగా లోతట్టు ప్రాంతాలను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని , ప్రమాదకర పరిస్థితులు ఉన్న చోట ముందస్తు హెచ్చరికలతో ప్రజలను అప్రమత్తం చేయడమే కాకుండా అధికారులు అవసరమైన

చర్యలు చేపట్టాలని సూచించారు. హైదరాబాద్ నగరంలో కురుస్తున్న వర్షం నేపథ్యంలో జీహెచ్ఎంసీ, హైడ్రాతో పాటు ఎన్డీఆర్ఎఫ్ , ఎస్డీఆర్ఎఫ్ బృందాలను అప్రమత్తంగా ఉంచాలని ఆయన ఆదేశించారు.

(డెస్క్)

**వర్షాలు**

రాష్ట్రంలో నిన్నటి నుంచి కురుస్తున్న వర్షాల కారణంగా పలు ప్రాంతాల్లో వాగులు, వంకల్ పొంగిపొర్లుతున్నాయి. లోతట్టు ప్రాంతాలు జలమయం కావడంతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. పలు చోట్ల రహదారులపై నీరు చేరడంతో వాహనాల రాకపోకలు స్తంభించాయి.

(డెస్క్)

సంగారెడ్డి-వర్షం

సంగారెడ్డి జిల్లాలో నిన్న రాత్రి నుంచి ఎడతెరిపి లేని వర్షంతో వాగులు పొంగిపొర్లుతున్నాయి. పటాన్ చెరు- శంకర పల్లి రహదారిపై వర్షపు నీరు ప్రవహిస్తోంది. సింగూరు రిజర్వాయర్ కు 80 వేల క్యూసెక్కుల వరద ప్రవాహం వస్తుండటంతో , 9 క్రస్ట్ గేట్ల ద్వారా అంతే మొత్తంలో నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు.

(SANGAREDDY, PTC)

యాదాద్రి భువనగిరి -వర్షపాతం

యాదాద్రి భువనగిరి జిల్లాలో  ఈ ఉదయం మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిశాయి. జిల్లా సగటు వర్షపాతం 30.6 మిల్లీ మీటర్లుగా నమోదైంది.

(పీ టీ సీ యాదాద్రి భువనగిరి)

కొత్తగూడెం - బొగ్గు ఉత్పత్తి ఆటంకం

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జిల్లావ్యాప్తంగా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా సింగరేణి బొగ్గు ఉత్పత్తికి అంతరాయం ఏర్పడుతోంది. కొత్తగూడెం , మణుగూరు, ఇల్లందులోని గనుల్లోకి వర్షం నీరు చేరడంతో 40వేల టన్నుల బొగ్గు ఉత్పత్తి నిలిచిపోయిందని అధికారులు చెబుతున్నారు.

(పీటీసీ, భద్రాద్రి కొత్తగూడెం)

భద్రాచలం-గోదావరి నీటి మట్టం

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వ్యాప్తంగా విస్తారంగా కురుస్తున్న వర్షాలతో పాటు ఎగువన నుంచి వరద నీరు కూడా వచ్చి చేరడంతో గోదావరిలో నీటిమట్టం వేగంగా పెరుగుతోంది. భద్రాచలం వద్ద నీటిమట్టం ప్రస్తుతం 42.3 అడుగులకు పెరిగింది.

(PTC- B.KGM)

జీఎస్టీ-వనపర్తి

కేంద్ర ప్రభుత్వం ఈ నెల 22వ తేదీ నుంచి అమలు చేస్తున్న జీఎస్టీ సంస్కరణల వల్ల సామాన్య మధ్యతరగతి ప్రజలకు ఔషధ ధరలు మరింత అందుబాటులోకి వచ్చాయని డ్రగ్ అండ్ కెమిస్టు సంఘం వనపర్తి జిల్లా అధ్యక్షుడు అల్లంపల్లి సురేష్ తెలిపారు.

(బైట్ అల్లంపల్లి సురేష్)

పిటిసి, వనపర్తి

కరీంనగర్-జీఎస్టీ

భారత్ ను స్వయం సమ్రుద్ధి చెందిన దేశంగా అభివ్రుద్ధి చేసేందుకు ప్రధానమంత్రి నరేంద్రమోదీ చేపడుతున్న కార్యక్రమాలకు ప్రతి ఒక్కరూ సంపూర్ణ మద్దతివ్వాలని కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ కోరారు. కరీంనగర్ జిల్లా కేంద్రం మహా శక్తి ఆలయంలో

'ఏర్పాటు చేసిన కార్యక్రమంలో  స్వరాజ్ ట్రాక్టర్స్ డీలర్స్ అసోసియేషన్ నాయకులు ఆయా ట్రాక్టర్లను కేంద్ర మంత్రి బండి సంజయ్ చేతుల మీదుగా రైతులకు అందజేశారు.

బైట్ .. గంగాడి కృష్ణ రెడ్డి - అధ్యక్షులు, బీజేపీ పార్టీ, కరీంనగర్

(పిటిసి, కరీంనగర్)

జూబ్లీహిల్స్-బీఆర్ఎస్ టికెట్

జూబ్లీహిల్స్ నియోజకవర్గ ఉప ఎన్నికలో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా  మాగంటి సునీత గోపీనాథ్ ఆ పార్టీ అధ్యక్షుడు చంద్రశేఖర్ రావు ప్రకటించారు.  సిట్టింగ్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ మరణంతో జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక జరగనుంది. మాగంటి గోపీనాథ్ పార్టీకి , ప్రజలకు అందించిన సేవలకు  గుర్తింపు గౌరవాన్నిస్తూ, జూబ్లీ హిల్స్ ప్రజల ఆకాంక్షల మేరకు దివంగత గోపీనాథ్ కుటుంబానికే  అవకాశం ఇవ్వాలని చంద్రశేఖర్ రావు ఈ నిర్ణయం తీసుకున్నారని పార్టీ ఓ ప్రకటనలో తెలిపింది.

డెస్క్

**బీఎస్ఎస్ ఎల్-4జీ**

ప్రభుత్వ రంగ టెలికాం సంస్థ బీఎస్ఎన్ఎల్ దేశవ్యాప్తంగా 4జీ సేవలను ప్రారంభించేందుకు రంగం సిద్ధమైంది. ఆత్మనిర్భర్ భారత్ , మేకిన్ ఇండియా స్ఫూర్తితో , పూర్తిగా దేశీయ పరిజ్ఞానంతో అభివృద్ధి చేసిన 4జీ టెక్నాలజీని రేపు ప్రధాన మంత్రి , నరేంద్ర మోదీ ప్రారంభించనున్నట్లు బీఎస్ఎన్ఎల్ తెలంగాణ సర్కిల్ చీఫ్ జనరల్ మేనేజర్  G.రత్నకుమార్ వెల్లడించారు. దేశవ్యాప్తంగా ఏకకాలంలో 97,500 టవర్ల ద్వారా ఈ సేవలను అందుబాటులోకి తీసుకురానున్నట్లు ఆయన తెలిపారు. ప్రధానమంత్రి ఒడిశాలోని ఝూర్సుగూడ గ్రామం నుంచి ఈ సేవలను లాంఛనంగా ప్రారంభిస్తారని పేర్కొన్నారు. తెలంగాణలో తొలి దశలో నిజామాబాద్, నల్లగొండ జిల్లాల్లో ఈ సేవలు ప్రారంభమవుతాయని  హైదరాబాద్‌లోని కార్యాలయంలో ఈ రోజు మీడియా  సమావేశంలో తెలిపారు.  టీసీఎస్ సాంకేతిక సహకారంతో 37 వేల కోట్ల

రూపాయల భారీ వ్యయంతో దేశంలో తొలిసారిగా పూర్తి స్వదేశీ 4జీ టెక్నాలజీని వినియోగిస్తుండటం గర్వకారణమని సీజీఎం అన్నారు.

ప్రెస్ నోట్

ఆసిఫాబాద్ కేంద్ర బృందం

ప్రధానమంత్రి జన జాతీయ గ్రామీణ ఉత్కర్ష్ అభియాన్ పథకం ద్వారా కేంద్ర ప్రభుత్వం గిరిజనులకు అందిస్తున్న సంక్షేమ , అభివృద్ధి పథకాలు గిరిజనులకు అందుతున్నాయా అనే విషయంపై కేంద్ర అధికార ప్రతినిధి బృందం ఈరోజు ఆసిఫాబాద్ జిల్లాలోని రౌటసంకెపల్లి గ్రామంలో పర్యటిస్తోంది. గ్రామస్తులతో గిరిజన సంక్షేమ శాఖ ఉపసంచాలకురాలు రమాదేవి నేతృత్వంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కేంద్ర బృందం సభ్యుడు తాజిందర్ సింగ్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం గిరిజన ప్రజల అభివృద్ధికి అన్ని విధాల చర్యలు తీసుకుంటుందన్నారు. జిల్లాలోని 102 గిరిజన గ్రామాల్లో ఈ పథకం ప్రారంభించినట్టు తెలిపారు. ఇందులో భాగంగా గిరిజనుల కోసం అమలు చేస్తున్న సేవల వివరాలను వెల్లడించి వాటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

(ఆసిఫాబాద్ జిల్లా పిటిసి)

హైదరాబాద్ మెట్రో

భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా హైదరాబాద్‌లో మెట్రో రైలు సేవలను విస్తరించేందుకు , ఇప్పుడున్న మొదటి దశ మెట్రోను తన నియంత్రణలోకి తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఎల్ అండ్ టీ మెట్రో సంస్థ కంపెనీ రవాణా సంబంధిత వ్యాపారాల నుంచి వైదొలగిన నేపథ్యంలో మెట్రో రెండో దశ విస్తరణలో భాగస్వామిగా ఉండలేమని ఆ సంస్థ ప్రకటించింది. దాంతో మెట్రో మొదటి దశను ప్రభుత్వమే స్వాధీనం చేసుకుని రెండో దశ విస్తరణ కార్యక్రమాలు కొనసాగించాలని నిర్ణయించింది. మెట్రో రైలు విస్తరణకు సంబంధించి కేంద్ర

ప్రభుత్వ అభ్యంతరాలను పరిశీలించిన అనంతరం ఈ అంశంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉన్నతస్థాయి సమావేశం నిర్వహించారు.

(పీఎన్)

చాకలి ఐలమ్మ

ఈరోజు తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ జయంతిని రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తోంది. భూమి కోసం , భుక్తి కోసం, వెట్టి చాకిరి విముక్తి కోసం దొరలపై తిరగబడిన **చాకలి ఐలమ్మ** జయంతి సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆ యోధురాలికి నివాళులర్పించారు. కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి , ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క , పలువురు రాష్ట్ర మంత్రులు , ప్రజా ప్రతినిధులు ఐలమ్మకు నివాళులు అర్పించారు. నిజాం నిరంకుశత్వానికి, భూస్వాముల అకృత్యాలకు వ్యతిరేకంగా భూమి కోసం , భుక్తి కోసం , వెట్టిచాకిరి నుంచి విముక్తి కోసం ఐలమ్మ చేసిన పోరాటం ఎన్నో ప్రజా ఉద్యమాలకు స్ఫూర్తిదాయకమని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అన్నారు. తెలంగాణ రైతాంగ పోరాటానికి శ్రీకారం చుట్టిన ఐలమ్మ చెసిన పోరాటానికి తెలంగాణ చరిత్ర పుటల్లో ప్రత్యేక స్థానం ఉందని సోషల్ మీడియా పోస్టులో పేర్కొన్నారు.

(డెస్క్)

ఐలమ్మ జిల్లాలు

బలహీన వర్గాల హక్కుల కోసం పోరాడిన వీరనారి , చాకలి ఐలమ్మ త్యాగాన్ని స్మరించుకోవడమే కాక భావి తరాలకు తెలియజేయాలని మంత్రి అడ్లూరి లక్ష్మణ్ అన్నారు. జగిత్యాల జిల్లా ధర్మపురి క్యాంప్ కార్యాలయంలో , చింతామణి కట్టమీద ఉన్న ఐలమ్మ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టరేట్ లో బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన చాకలి ఐలమ్మ జయంతి వేడుకలకు జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా హాజరయ్యారు. ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు

అర్పించారు.   వీర వనిత చాకలి ఐలమ్మ ప్రదర్శించిన పోరాట స్ఫూర్తి మహిళా శక్తికి స్ఫూర్తిదాయకమని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. జిల్లా కలెక్టరేట్లో    ఐలమ్మ చిత్ర పటానికి హర్ష పూల మాల వేసి నివాళులు అర్పించారు.   తెలంగాణ ఉద్యమ నాయకురాలు చాకలి ఐలమ్మ చేసిన పోరాటం   స్ఫూర్తి దాయకమని నల్లగొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు.

(పీటీసీ, సిరిసిల్ల, పెద్దపల్లి, నల్లగొండ, జగిత్యాల)

జల్ సంచయ్–జన భాగిధారి నిర్మల్ జిల్లాకు రెండో ర్యాంకు

నీటి సంరక్షణ, ప్రజల భాగస్వామ్యం, పర్యావరణ పరిరక్షణలో విశిష్ట కృషి చేసి, జల్ సంచయ్ – జన భాగిధారి కార్యక్రమంలో   నిర్మల్ జిల్లా జాతీయ స్థాయిలో రెండవ ర్యాంక్ సాధించింది. రెండో కేటగిరీలో ఈ ఘనత సాధించిన జిల్లాకు ఒక కోటి రూపాయల నగదు బహుమతి లభించింది.

(పిటిసి నిర్మల్ జిల్లా)

వాతావరణం

రాష్ట్రంలో నేడు పలు ప్రాంతాల్లో అతి భారీ నుంచి అత్యంత భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది.   **జగిత్యాల, జయశంకర్ భూపాలపల్లి , కామారెడ్డి, మహబూబాబాద్, మహబూబ్‌నగర్, మెదక్, ములుగు, నాగర్‌కర్నూల్, నిర్మల్, నిజామాబాద్, రాజన్న సిరిసిల్ల, సంగారెడ్డి, వికారాబాద్, వనపర్తి, వరంగల్** జిల్లాల్లో అక్కడక్కడా అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని ఆరెంజ్ హెచ్చరిక   జారీ చేసింది. హైదరాబాద్ నగరంలోని కొన్ని చోట్ల మోస్తరు నుంచి భారీ వర్షాలు కరిసే అవకాశం ఉందని తెలిపింది.

(డెస్క్)

పెట్రోల్ బంక్

రాష్ట్ర ప్రభుత్వ నియమ నిబంధనల ప్రకారం పెట్రోల్ బంక్ ల్లో మౌలిక సదుపాయాలు లేకపోతే నిర్వాహకులపై కేసుల నమోదు చేస్తామని పౌర సరఫరాల శాఖ ఎన్ఫోర్స్మెంట్ డిప్యూటీ తాశిల్దార్ మాచన రఘునందన్ స్పష్టం చేశారు. ఆయన నిన్న నల్గొండ జిల్లా మాల్ లో పెట్రోల్ బంక్ ల ను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రఘునందన్ మాట్లాడుతూ... పలు పెట్రోల్ బంకు యాజమాన్యాలు ఏయిర్ ఫిల్లింగ్ యంత్రాల ను సరిగ్గా నిర్వహించడం లేదని , ఫిల్లింగ్ స్టేషన్లలో వినియోగదారులకు త్రాగునీరు ,  గాలి నింపే యంత్రాలు అందుబాటులో ఉంచాలని బంక్ యాజమాన్యాలకు సూచించారు.

ప్రెస్ నోట్

నల్లగొండ జిల్లా -జల్ సంచయ్ ఔర్ జన్ భాగీదారీ అవార్డు

జల సంరక్షణ- ప్రజల భాగస్వామ్యం -జల్ సంచయ్ ఔర్ జన్ భాగీదారీ పథకాన్ని పక్కాగా అమలు పరచడంలో నల్లగొండ జిల్లా జాతీయ అవార్డు సాధించింది నీటి సంరక్షణ కోసం జిల్లాలో డీఆర్డీఏ ఆధ్వర్యంలో చెక్ డ్యాములు , ఇంకుడు గుంతలు తదితర నిర్మాణాలు చేపట్టినందుకు కేంద్ర ప్రభుత్వం ఈ జాతీయ అవార్డు ప్రకటించింది. ఈ పురస్కారం కింద జిల్లాకు 2 కోట్ల రూపాయల నగదు ప్రోత్సాహకం లభించనుంది.

(పీటీసీ, నల్లగొండ)